

# మనం

చిత్తూరు | తిరుపతి

శనివారం 21, మార్చి 2026

4 పేజీలు




## రెండు రోజుల పర్యటన నిమిత్తం
# తిరుపతికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు



### స్వాగతం పలికిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు.

రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. స్వాగతం పలికిన జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఈఓ ఎం.రవిచంద్ర, ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎంపీ డి.ప్రసాదరావు తదితర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు.శుక్రవారం రాత్రికి తిరుమలలోనే బస చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. మనుమడు నారా దేవాన్ష్ పుట్టిన రోజును పురస్కరించుకుని కుటుంబ సమేతంగా నేటి ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కాంప్లెక్సులో భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేయనున్న సీఎం.అన్న ప్రసాద వితరణ కోసం ఒక్కరోజు వ్యయం అయ్యే మొత్తం రూ.44 లక్షలను విరాళంగా ఇవ్వనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం.ఇప్పటికి 12 సార్లు తిరుమలలోని శ్రీవేంకటేశ్వర అన్నప్రసాద ట్రస్టుకు విరాళాన్ని అందించిన సీఎం చంద్రబాబు.తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కాంప్లెక్సులో స్వయంగా భక్తులకు వడ్డించనున్న సీఎం చంద్రబాబు కుటుంబం. అనంతరం భక్తులతో మాట్లాడనున్న ముఖ్యమంత్రి. 10 గంటలకు తిరుమలలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించనున్న ముఖ్యమంత్రి.అనంతరం స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ సంయుక్తం ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల విశ్లేషణా ల్యాబొరేటరీని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





# పసుపు కుంకుమ చీరాజాకెట్ పండ్లు పంపిణీ

### ప్రతి ఇంటిపైన జై శ్రీరామ్ కాషాయం జెండా

### శ్రీవారి భక్తులు జగన్నాథం. కవిత



తిరుపతి మార్చి 20 మనం న్యూస్: ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవారి భక్తులు సమాజసేవకులు జగన్నాదం మహిళలకు పసుపు కుంకుమ చీరా జాకెట్టు పండ్లు పంపిణీ చేశారు. గురువారం స్థానిక సత్యనారాయణపురం కూడలి సమీపంలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో గీతా పారాయణం గురువుని కవిత పలువురు మహిళలతో ఉగాది సందర్భంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి బీసీ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శ్రీవారి భక్తులు, సమాజ సేవకులు జగన్నాథం ఆధ్వర్యంలో పలువురు మహిళలకు పసుపు కుంకుమ చీర జాకెట్ పండ్లు పంపిణీ చేశారు. అలాగే శ్రీకృష్ణ మందిరంలో పిల్లలకు గీతా పారాయణం చేయు గురువు కవిత జై శ్రీరామ్ అంటూ కాషాయం జెండాను ప్రతి ఇంటిపైన ఉండేలా చూడాలని అందరికీ కాషాయం జండాలను పంచారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ ఉగాది తెలుగువారి మొదటి పండుగ తెలుగు సంవత్సరం ఈ పండుగతో మొదలవుతుందని ప్రతి ఒక్కరూ అను రుచులు కలిసిన ఉగాది పచ్చడిని తయారు చేసుకొని పంచడం తినడం మన ఆనవాయితీ ఉగాది పచ్చడిలో తీపు,కారం, పులుపు,చేదు, వగరు, ఉప్పు ఈ ఆరు రుచులను కలిపి తినడం అంటే మన జీవితంలో కూడా కష్టసుఖాలను ఎలాంటి ఒడిలోడుకులైన సర్దుకుని సాఫీగా జీవనం గడపాలని అర్థం అన్నారు. ఈ కార్యక్రమంలో అభయ హస్త గోవింద సేవ మండలి శ్వేతా చంద్రమౌళి, సంకల్ప హాస్పిటల్ డైరెక్టర్ సోమేశ్వర్ బండ్ల , ఆటోనగర్ శివాలయం రమేష్ స్వామి, తేజశ్రీ, భవద్గీత పారాయణ విద్యార్థులు మరియు మహిళలు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ తిరుపతి జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




### 22న ఏపీడబ్ల్యూజేఎఫ్ తిరుపతి జిల్లా ప్రధమ మహా సభ విజయవంతం చేయండి.

తిరుపతి ప్రెస్‌క్లబ్, మార్చి 20, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు తిరుపతిలోని రాస్ బిల్డింగ్‌లో నిర్వహించనున్న తిరుపతి జిల్లా ప్రధమ మహాసభల పోస్టర్‌ను యూనియన్ నాయకులు తిరుపతి ప్రెస్‌క్లబ్ లో శు క్రవారం ఉదయం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వలిగలం గోపి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై పోరాడడానికి, జర్నలిస్టుల గలాన్ని ప్రభుత్వానికి తెలియజే యడా నికి ఏర్పడ్డ సంస్థ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అని అలాగే జర్నలిస్టుల సమస్యలపై పోరాటానికి ఈ సంఘం ముందుంటుందని అన్నారు. ఈనెల 4వ తేదీన విజయవాడలో జరిగిన చలో విజయవాడ కార్యక్రమ సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పక్క రాష్ట్రాలలో లాగా జర్నలిస్టులకు పింఛన్ పథకాలను అమలుచేయాలని, వెటర్నర్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, అలాగే ఎన్నో సంవత్సరాల జర్నలిస్టుల చిరకాల కోరిక అయినటువంటి జర్నలిస్టులకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు తిరుపతిలోని రాస్ బిల్డింగ్‌లో జరగనున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ తిరుపతి జిల్లా ప్రధమ మహాసభకు తిరుపతి జిల్లా జర్నలిస్టు మిత్రులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా నాయకులు జి. చంగల్రాయలు,( గాంధి )పానేటి చెంగల్రా యులు, శ్రీనివాసులు, తిరుపతి నియోజకవర్గం అధ్యక్షులు బాల సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి చామంచి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట రాములవారి కల్యాణానికి
# రాష్ట్ర గవర్నరు,రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆహ్వానం



తిరుపతి(టిటిడి), మార్చి 19,మనం న్యూస్:కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీకోదండరామాలయ శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏప్రిల్ 1వ తేదీన ప్రతిష్టాత్మకంగా జరుగనున్న శ్రీసీతారాముల కల్యాణానికి విచ్చేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని గురువారం టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ను విజయవాడలోని గవర్నర్ బంగ్లాలో శాలువతో సన్మానించి శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. ముఖ్యమంత్రిని అమరావతిలోని సిఎం స్వగృహంలో శాలువతో సన్మానించి శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. టిటిడి వేద పండితులు వేదాశీర్వచనం చేశారు.



## తిరుమల శ్రీవారి అభిషేక సేవలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

తిరుమల, మార్చి 20,మనం న్యూస్:తిరుమల శ్రీవారి అభిషేక సేవలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.శుక్రవారం వేకువజామున కుటుంబ సమేతంగా అభిషేకం సేవలు పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశ ప్రజల క్షేమం, రైతుల శ్రేయస్సు కోసం ప్రార్థించినట్లు తెలిపారు.ఉగాది సందర్భంగా వేంకటేశుని ఆశీస్సుల కోసం వచ్చానన్నారు. ప్రపంచమంతా యుద్ధభూమిలో ఉంటే భారత్ సేఫ్ జోన్లో ఉందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఆధ్యాత్మికత, శాంతి, అభివృద్ధి నడుస్తోందన్నారు.



## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

తిరుమల, మార్చి 20,మనం న్యూస్:హైదరాబాద్ కు చెందిన ముత్తా గౌతమ్ దంపతులు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రకు విరాళం డీడీని అందజేశారు....



## తిరుపతికి విచ్చేసిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గారికి సాదర స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు

చిత్తూరు : రెండు రోజుల పర్యటన నిమిత్తం హెలికాప్టర్లో తిరుపతి శ్రీవెంకటేశ్వర వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడా మైదానానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు సాదర స్వాగతం పలికారు .



## జాబ్ క్యాలండర్ కాదు.. నిరుద్యోగుల దగా క్యాలండర్

2లో




# ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు

**అకాల వర్షాలు, గ్యాస్ సరఫరాపై**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష**

**జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి హాజరైన జిల్లా జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఏ. రాజేంద్రన్**





(చిత్తూరు, మార్చి 20 మనం న్యూస్):- ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. దీనిపై శుక్రవారం క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎల్పీజీ సరఫరాపైనా సీఎం సమీక్షించారు. ఇరాన్ -- ఇజ్రాయిల్, అమెరికా మధ్య మరి కొన్నాళ్లు యుద్ధం కొనసాగితే... ఎల్పీజీ గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినే అవకాశం ఉందని, ఆ సంక్షోభాన్ని ఎదుర్కొనేలా రాష్ట్రంలో సమర్ధవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉందని సీఎం అధికారులకు సూచించారు. ఎక్కడా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వకుండా చూడాలన్నారు. గ్రామీణ - గిరిజన ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆలయాలు, అన్న క్యాంటీన్లు, అంగన్వాడీలకు గ్యాస్ డెలివరీలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్జీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎరువులు, పెట్రోల్, డీజిల్‌కు లోటు రానివ్వకుండా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్లోనే జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్ ఆయన ఛాంబర్ నందు వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి హాజరయ్యారు

# జాబ్ క్యాలండర్ కాదు.. నిరుద్యోగుల దగా క్యాలండర్

**అసలైన జాబులు దాచేసి జాబ్ క్యాలెండర్ వదులుతారా ?**

**10,060 పోస్టులుతో ఎంత మందికి న్యాయం చేస్తారు**

**జాబ్ క్యాలండర్ విడుదలపై చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విమర్శలు**



తిరుపతి రూరల్ మార్చి 20 మనం న్యూస్: ఇది జాబ్ క్యాలండర్ కాదు.. నిరుద్యోగుల దగా క్యాలండర్" అంటూ రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విమర్శించారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటిగా.. అమలు మరోలా సాగుతోందని మండిపడ్డారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని చంద్రగిరి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్లు అధికారంలోకి రాకముందు లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీలను భర్తీ చేయకుండా కాలం గడుపుతున్నారని ఆరోపించారు. యువగళం పాదయాత్రలో అబద్ధాలు చెప్పి అందలం ఎక్కిన తరువాత అరచేతిలో వైకుంఠాన్ని చూపుతున్నారని విమర్శించారు.

**జాబులు దాచేసి.. జాబ్ క్యాలెండరా..?**

గత జగనన్న ప్రభుత్వంలో 2024 మార్చి నాటికి 11.79 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు వుండగా చంద్రబాబు పాలనలో 2025 డిసెంబరు నాటికి ఆ సంఖ్య 10.07 లక్షలకు పడిపోయిందని తెలిపారు. అంటే 22 నెలల్లోనే 1.72 లక్షల ఉద్యోగాలు తగ్గిపోయాయని, అవన్నీ ఖాళీలుగా వున్నప్పటికీ నియామక ప్రక్రియ ఎందుకు చేపట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. లక్షలాది జాబులు దాచేసి వందల్లో జాబ్ క్యాలెండర్ వదలడం నిరుద్యోగులను మోసం చేయడం కాదా..?అని ప్రశ్నించారు.

**హామీలు గాలిలో..క్యాలండర్ కాగితంలో..**

ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్లు గడచినా ఒక్క జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. విద్యార్థి సంఘాల పోరాటం, వైఎస్ఆర్సీపీ ప్రశ్నించడంతో ఎట్టకేలకు 10,060 పోస్టులతో ఒక బూటకపు జాబ్ క్యాలండర్ విడుదల చేయడం జరిగిందని, ఆ జాబ్ క్యాలండర్ ముమ్మాటికీ నిరుద్యోగులను మోసం చేయడానికే విడుదల చేసినట్టు విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో భారీగా ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని దాచిపెట్టి తక్కువ పోస్టులతో జాబ్ క్యాలండర్ విడుదల చేసి ప్రభుత్వ అనుకూల మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోందని ఆరోపించారు.

**నిరుద్యోగులకు రూ.21,600 కోట్లు ఎగ్గొట్టారు.**

ప్రతి నెలా నిరుద్యోగ భృతి కింద రూ.3వేల రూపాయలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్లు దాటినా అమలు చేయడం లేదన్నారు. దీని ద్వారా నిరుద్యోగులకు చేరాల్సిన రూ.21,600 కోట్లు ప్రభుత్వం ఎగ్గొట్టిందని ఆరోపించారు. నిరుద్యోగు భృతి ఇస్తామని ఇవ్వక పోగా ఉద్యోగ అవకాశాలు కూడా చూపడం లేదన్నారు. అలాగే వాలంటీర్లకు రూ.10వేలు గౌరవ వేతనం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక వాలంటరీ వ్యవస్థనే రద్దు చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికి దక్కిందన్నారు. వాలంటీర్ల పొట్టకొట్టి ప్రతి ఏటా రూ.1500కోట్లు ఖాజానాలో దాచుకుంటున్నారని, ఇలా నిరుద్యోగ యువతను రాజకీయాలకు వాడుకున్నారే తప్ప వారి బాగుకోసం ఒక్క మంచి పని కూడా చేయడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు.

**టీచర్ పోస్టులపై డబుల్ గేమ్..**

యువగళం పాదయాత్ర చేస్తున్న సమయంలో ప్రస్తుత విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడం లేదని గత ప్రభుత్వంపై నిందలు మోపారని, నిజంగా ఆ ఉద్యోగాలు ఖాళీగా వున్నట్లయితే రెండేళ్లు గడచినా ఆయన ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలన్నారు. ఇప్పుడు విడుదల చేసిన జాబ్ క్యాలండర్లో పాఠశాల, ఇంటర్ విద్యలో కేవలం 3,004 పోస్టులు మాత్రమే ప్రకటించడం ఆయన అబద్దాలకు నిదర్శనమన్నారు. చివరగా చంద్రబాబు ప్రభుత్వం పారదర్శకంగా జాబ్ క్యాలండర్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వానికి పతనం ఆరంభమైందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు ఓబుల్రెడ్డి, జిల్లా విద్యార్థి సఘం నేతలు రెడ్డిచెర్ల నరేష్బాబు, సుధీర్కుమార్, చంద్రగిరి నియోజకవర్గ అధ్యక్షులు చెంగల్రెడ్డి, మండలాల విద్యార్థి సంఘం అధ్యక్షులు గూడూరు రఫీ, యశ్వంత్రెడ్డి, వినోద్కుమార్, నక్కా హరినాథ్, శేషారెడ్డిలు వున్నారు.

# మాట నిలబెట్టుకుంటున్న రాష్ట్రమంత్రి యువనేత నారా లోకేష్

**ఉగాది పండుగ రోజు జాబ్ క్యాలెండర్ విడుదలపై హర్షం**

**రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్**




మదనపల్లి, మార్చి 20,మనం న్యూస్ : యువగళం పాదయాత్రలో రాష్ట్ర మంత్రి, టీడీపీ నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం ఉగాది పర్వదినం సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి శుభవార్త అందించిందని రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, హజ్ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్ పేర్కొన్నారు.శుక్రవారం మదనపల్లి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నారా లోకేష్ మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్లేకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని, ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు.యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని అమలు చేసి, మాట ఇస్తే తప్పని నాయకుడిగా నారా లోకేష్ నిలిచారని కొనియాడారు. వివిధ శాఖలకు సంబంధించి 25 విభాగాల్లో 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం సర్వత్రా హర్షనీయం అన్నారు.ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్ గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలలి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ కోరిన నిరుద్యోగులపై దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయని విమర్శించారు.

నిరుద్యోగ యువతకు వరుసగా రెండోసారి ఉద్యోగాల భర్తీ చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్, రామసముద్రం సింగిల్ విండో చైర్మన్ సీతప్ప, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ముద్దుకృష్ణ నాయుడు, రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ అయూబ్ భాష, నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు మంగళ ప్రభాకర్, తెలుగు యువత నాయకులు నిరంజన్ నాని, రాటకొండ గగన్, రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఎస్.ఏ. మస్తాన్, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, మదనపల్లె పట్టణ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రామాంజులు తదితర కూటమి నాయకులు

## ముచ్చివోలులో శ్రీ సీతారామ స్వామి

# ఆలయ మహా కుంభాభిషేకంకు ఆహ్వానం



శ్రీకాళహస్తి రూరల్, మార్చి 20,మనం న్యూస్:శ్రీకాళహస్తి మండలంలోని ముచ్చివోలు గ్రామంలో నూతనం గా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ సీతారామ స్వామి వారి దివ్య దేవాలయం మహాకుంభాభిషేకం మార్చి 25వ తేదీన నిర్వహించనున్నట్లు శ్రీరామ సేవా సమితి, మరియు ముచ్చివోలు హరేరామ భజన బృందం వారు తెలియజేశారు ఇందులో భాగంగా 23 మార్చి నుంచి కార్యక్రమాలు 25 మార్చి వరకు జరుగునున్నాయి ఆధ్యాత్మిక రంగంలో ముచ్చివోలు గ్రామం ఎంతో ముందంజలో ఉంది. ఈ ముచ్చివోలుగ్రామం లో అనేక రకాల ఆలయాలు ప్రతి పండుగను నిర్వహించేందుకు ఉన్నాయి. సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ సహకారంతో నిర్మించారు . కార్యక్రమాలు మార్చి 23న భగవత్ ప్రార్ధన, అనుజ్ఞ, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధన పూజ, పంచగవ్యారాధన, ఋత్విక్ వరణం, రక్షాధారణ ,పంచగవ్య ప్రాసన, గ్రామోత్సవం, మృత్సంగ్రహణం, శాల వాస్తు, అంకురార్పణం, సర్వ అగ్నికుండేషు అగ్ని ప్రతిష్ట, అకల్మష హోమం, కుంభారాధన, ఊక్త హోమం, లఘు పూర్ణాహుతి, చతుర్వేదం ,హారతి 24 మార్చి విశ్వక్సేన పూజ, పుణ్య హవాచనం, అగ్ని ప్రణయనం, కుంభఆరాధన , ఉత్త హోమం, 25 మార్చి ఉదయం 9: 48 ని నుండి 9 గంటల 52 నిమిషాల మధ్యలో మహాకుంభాభిషేకం తరువాత మహా పూర్ణాహుతి, యంత్రస్థాపన దేవస్య బింభస్థాపన, యాత్రాదానం, విమాన కుంభాభిషేక సంప్రోక్షణ, ఆరాధన, బలి ,స్వామి దర్శనం, గో దర్శనం, కన్యాదర్శనం, హారతి, శ్రీనివాస శాంతి కళ్యాణ మహోత్సవం, అక్షతారోపణం, బ్రహ్మగోష, వేద ఆశీర్వచనంతో ముగిస్తుంది ఈ మూడు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తారు అదేవిధంగా 25వ తేదీ శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహించబడుతుంది అని శ్రీ సీతారామ సేవా సమితి వారు, ముచ్చివోలు హరేరామ భజన బృందం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి స్వామి అమ్మవార్ల కృపా కటాక్షాలను పొంది జయప్రదం చేయవలసిందిగా ముచ్చివోలు హరేరామ భజన బృందం , శ్రీరామ సేవా సమితి వారు, గ్రామ సర్పంచ్, మరియు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు



## కాణిపాకం ఆలయంలో వైభవంగా పంచాంగ శ్రవణం

పూతలపట్టు కాణిపాకం మార్చి 19 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామి వారి ఆలయం కళ్యాణ వేదిక నందు గురువారం తెలుగు సంవత్సరం ఉగాది పురస్కరించుకుని వైభవంగా ఆలయంలో పంచాంగ శ్రావణం కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొని స్వామి వారికి ఎటువంటి వస్త్రాలు సమర్పించడం జరిగింది స్వామి వారి దర్శించుకుని పంచాంగ శ్రావణం కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళీమోహన్ కు స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు ఈవో శ్రీ పెంచల కిషోర్ తర్వాత కళ్యాణ వేదిక నందు నూతన దేవస్థానం వారు ముద్రించిన పంచాంగాలను ఆవిష్కరించడం జరిగింది, కళ్యాణ వేదిక నందు సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామివారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వైభవంగా గ్రామ పురోహితులు శ్రీ మోహన్ రామలింగం పంచాంగ శ్రావణం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు నాగరాజు నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, అనసూయ, పద్మలత, ఈ.ఈ వెంకటనారాయణ, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, కాణిపాకం ఆస్థాన పంచాంగ కర్త శ్రీ శివ కుమార్ శర్మ ప్రవచనకర్త రామకృష్ణ సోమయాజులు అర్చకులు, వేద పండితులు,స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయంలో ప్రత్యేక అభిషేకము గ్రామోత్సవం:!



పూతలపట్టు కాణిపాకం మార్చి 19 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామి ఆలయం నందు గురువారం రాత్రి స్వామివారికి ప్రత్యేక అభిషేకము బ్రహ్మోత్సవ కార్యక్రమం రంగా రంగా వైభవంగా నిర్వహించారు వినాయక స్వామివారి ఆలయం నందు తెలుగు సంవత్సరం ఉగాది పురస్కరించుకుని గురువారం ప్రధాన ఆలయంలో స్వామివారికి ఉదయం ప్రత్యేక అభిషేకము చందన అలంకారం, ఆలయంలో పుష్ప వివిధ రకాల అలంకరణలు ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా అడపగుండ్లపల్లి, స్వర్గ శ్రీ మహదేవ నాయుడు కుటుంబ సభ్యులు నిర్వహించారు,సాయంత్రం ప్రధాన ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకము గ్రామోత్సవం ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా రాధాకృష్ణన్ వేలూరుకి చెందినవారు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు వాసు, కోదండపాణి, టెంపుల్స్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, తదితరులు ఉన్నారు.

## అల్లా దీవెనలుముస్లిం సోదరులకు ఎల్లప్పుడూ తోడుగాఅండగా ఉండాలి:!

**టిడిపి నాయకుడు గుంటూరు మురళి:!**




పూతలపట్టు మార్చి 20 మనం న్యూస్: పవిత్రమైన రంజాన్ పండగ పురస్కరించుకొని అల్లా దీవెనలు ఎల్లప్పుడూ ముస్లిం సోదరులకు అండగా అల్లా మనస్ఫూర్తిగాదీవించాలని ఎల్లప్పుడూ వారికి తోడుగా ఉండాలని తను కోరుకున్నట్లు పూతలపట్టు తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు మురళి శుక్రవారం తెలియజేశారు అలాగే రంజాన్ ఉపవాసముండే పండగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పూతలపట్టు తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు మురళి స్పష్టం వ్యక్తం తెలియజేశారు ఈ సందర్భంగా శుక్రవారం పూతలపట్టు మత పెద్దలు ముస్లిం సోదరులను కలిసి మురళికి శుభాకాంక్షలు తెలియజేశారు ముస్లిం మత పెద్దలు యువకులు గుంటూరు మురళికి టోపీ ధరించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ముస్లిం నాయకులు , ముస్లిం మత పెద్దలు అయిన ముతవల్లీ యస్. అబ్దుల్ రహీమ్ వైస్ ముతవల్లీ సెక్రటరీ యస్. అబ్దుల్ ఘనీ ట్రెజరర్ యస్. రఫి యస్.హమీద్ బాష హ్యూమాన్ రైట్స్ మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చిత్తూరు జిల్లా , కమిటీ సభ్యులు యస్. రషీద్, యస్. మస్తాన్, యస్. ఖాదర్ వలీ, యస్. ఖాజా, సయ్యద్ రహమాన్, యస్. గౌస్ బాషా, హరూన్, యస్. షబ్బీర్, యస్. హామీద్, యస్. రెడ్డి బాషా, యస్. సయ్యదు, యస్. మహబూబ్ బాషా, షెహన్షా పెద్దలు హైదర్, మస్తాన్, రాజా, బాబు, సర్వర్ బాషా, ఫరీద్, దావూద్, రియాజ్, యువకులు ఇమ్రాన్, జాకీర్, నవాజ్, రసూల్, నాగూర్ బాబు, గౌస్ పీర్, గౌస్ బాషా, అనిల్ బాషా, కరీముల్లా, సలీం, జీలానీ, రోషన్ మొదలైన గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దోమల వల్ల ప్రభులే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**మలేరియా సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్.**



పీలేరు మార్చి 20 మనం న్యూస్: ఫ్రైడే డ్రై డే సందర్భంగా పీలేరు శ్రీనాథపురం కాలనీలో శుక్రవారంఉమ్మడి చిత్తూరు జిల్లాల మలేరియా సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్ సిబ్బందితో కలిసి దోమ కాటు వల్ల వ్యాపించే వ్యాధులు పట్ల స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమశీ కల్పించి మురికినీటి కాలువలో నీళ్లు నిలువ ఉండరాదని అట్లా నిలిచిన చోట లార్వా అనే దోమ గుడ్లు ఉత్పత్తి చేసి ఆ దోమకాటువల్ల మలేరియా టైఫాయిడ్ చికెన్ గున్యా,బోధకాలు మెదడువాపు వ్యాధి సంభవిస్తాయని. ఇంటి పరిసరాలలో నీటి నిల్వాలు ఉండకుండా, ఎక్కడపడితే అక్కడ చెత్తలు కాలవల్లో వేయరాదని ఇంటి వద్ద నీటి తొట్లపైన డ్రమ్ములు పైన మూతలు వెయ్యాలని ఈగలు దోమలు ముసిరే ఆహార పదార్థాలు తినరాదని. దోమకాటు నుండి రక్షణ పొందడానికి దోమతెరలు జట్కాయిల్స్ వేపాకు పొగ చక్కటి పరిష్కారమని ఉదయం ఎనిమిది గంటల లోపు సాయంత్రం 8 గంటల లోపు ఇళ్లల్లోకి దోమలు ప్రవేశిస్తుంటాయని వాటి నుండి రక్షించుకోవాలని అవగాహన కల్పించారు. మురుగునీటి నిల్వాలు ఉన్నచోట బిటి, అబెట్ పౌదరు చల్లించారు. శ్రీనాథపురం కాలనీలో మురికినీటి కాలువలు అన్నిటికీ త్వరలో పిచికారి చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేగల్లు పిహెచ్చి ఆరోగ్య కార్యకర్తలు శివప్రసాద్ మనోహర్,ద్రాక్షాయణి ఆశాలు ఎల్లమ్మ,సుమలత కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## 22న ఎపి.డబ్ల్యూ.జే.ఎఫ్ ప్రధమ మహాసభ విజయవతం చేయండి.

### తిరుపతి జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చి 20 మనం న్యూస్ : ఎపి.డబ్ల్యూ.జే.ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల మార్చి 22వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు తిరుపతిలోని రాస్ బిల్డింగ్ లో నిర్వహించనున్నారని అందరూ కలిసి జయప్రదం చేయాలని కోరారు. తిరుపతి జిల్లా ప్రధమ మహాసభల పోస్టర్ ను ఆ సంఘం నాయకులు తిరుపతి ప్రెస్‌క్లబ్ లో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వలిగులం గోపి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై పోరాడడానికి, జర్నలిస్టుల గలాన్ని ప్రభుత్వానికి తెలియజేయడానికి ఏర్పడ్డ సంస్థ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అని అన్నారు. పక్క రాష్ట్రాలలో లాగా జర్నలిస్టులకు పింఛన్ పథకాలను అమలుచేయాలని,వెటర్నర్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశామన్నారు. అలాగే జర్నలిస్టులకు ఇంటి స్థలాలలో మంజూరు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈనెల 4వ తేదీన విజయవాడలో జరిగిన సమావేశంలో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు.అలాగే జర్నలిస్టులకు సమస్యలపై పోరాటానికి ఈ సంఘం ముందుంటుందని తెలిపారు. జరగనున్న మహాసభకు తిరుపతి జిల్లా జర్నలిస్టు మిత్రులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా నాయకులు,జి. చంగల్రాయలు,( గాంది )పానేటి చెంగల్రాయులు, శ్రీనివాసులు, తిరుపతి నియోజకవర్గం అధ్యక్షులు బాల సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి చామంచి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామివారినీ దర్శించుకున్న పలువురు ప్రముఖులు:!







పూతలపట్టు కానిపాకం మార్చి 20 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించు కున్నారుచిత్తూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్ ఐ.ఏ.ఎస్ , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అలాగేకేంద్ర విద్యుత్ సహజవాయువుల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీకాంత్ నాగులపల్లి ఐ.ఏ.ఎస్ స్వామివారిని దర్శించుకున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నిమాపక శాఖ డీ.జీ శ్రీ ఐ.పి. వెంకటరమణ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ శరత్‌చంద్ర కల్యాణ చక్రవర్తి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఆలయ ఏఈ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, తదితరులు ఉన్నారు.

## కాణిపాకం ఆలయ నిత్య అన్నదానం ట్రస్ట్ కి లక్ష విరాళం



పూతలపట్టు కాణిపాకంమార్చి 20 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామి నిత్య అన్నదాన పథకానికి లక్ష రూపాయలు శుక్రవారం దాత సుజాత వారి కుటుంబ సభ్యులు, నిరాళంగా ఆలయ అధికారులకు అందించారు రంగారెడ్డి, హైదరాబాద్, వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదిత్తరులు పాల్గొన్నారు.

## 'పది' మూల్యాంకనములో మార్పులు తేవద్దు... వైఎస్ఆర్టీఏ డిమాండ్



(చిత్తూరు,మార్చ్20,మనం న్యూస్) : పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన విధానంలో మార్పులు చేయడం తగదని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వీ రెడ్డి శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే విన్నూత మార్పులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం పది పరీక్షల విధులు కేటాయింపుల్లో గందరగోళం చోటు చేసుకున్నదని మండిపడ్డారు. కాగా ఏప్రిల్ 4 తేది నుండి జరుగు పది జవాబు పత్రాల మూల్యాంకన విధానంలో ట్యాబ్ ఆధారిత మార్కుల నమోదుకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం ఈ ప్రక్రియకు 30 లక్షల నిధులు కేటాయించిందని ఇది ప్రజాధనం దుర్వినియో గమని దుయ్యపట్టారు. ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకుండా మార్కుల నమోదులో తప్పిదానికి భారీ జరీమానా నిబంధన విధించడం అధికారుల అవివేకానికి నిదర్శనం అన్నారు. సాంకేతిక సమస్యలు, సర్వర్ మొరాయించడం, నెట్ కవరేజ్ సరిగా లేకపోవడం తదితర సమస్యలు ఏర్పడినప్పుడు జరీమాన ఎవరికి విధించాలని ప్రశ్నించారు.మార్కుల నమోదుకు రాత్రిళ్ళు వేచి ఉండక తప్పదని హెచ్చరించారు.కావున ప్రయోగాత్మకంగా ప్రస్తుతం ఆరు సబ్జెక్టును రాష్ట్రవ్యాప్తంగా ఆరు స్పాట్ కేంద్రాల్లో మొదట అమలు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సాధ్య సాధ్యాలను పరిశీలించి రాబోవు సంవత్సరంలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని సూచించారు.

## ఉగాది కానుకగా యువతకు "జాబ్ క్యాలెండర్"

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



(చిత్తూరు,మార్చ్20మనం న్యూస్) : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యువతకు ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ఇందులో భాగంగా ఉగాది కానుకగా ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసినట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గత వైకాపా పాలనలో యువతకు ఉద్యోగాలు, ఉపాధి లేక వేలాదిమంది నిరుద్యోగులు ఆత్మహత్యకు పాల్పడ్డారని, కమిషన్ల కోసం కంపెనీలను తరిమేసి యువత భవిష్యత్తు నాశనం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాకా యువతకు అండగా నిలుస్తూ ఉద్యోగాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. శాఖల వారీగా భారీగా నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు. ఇప్పటికే 30 వేల పైగా డీఎస్సీ, కానిస్టేబుల్ నియామకాలు పూర్తి చేసినట్లు చెప్పారు. ఎమ్ఎస్ఎంఈ, జాబ్ ఫెయిర్, డెవలప్మెంట్, ఇండస్ట్రియల్, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీడ ఎలక్ట్రానిక్స్, పర్యాటక రంగాల్లో భారీగా ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు యువతకు అండగా నిలుస్తూ.. తన బ్రాండ్ ఇమేజ్ ద్వారా ఏపీలో యువతకు భారీగా కంపెనీలను తెచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్ గారు సారథ్యంలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఉద్యోగ నియామకాలు చేపడుతున్నట్లు చెప్పారు.

## పులి పట్లవైష్ణవి మాత ఆలయంలో శుక్రవారం పూజలు.



చౌడేపల్లి మార్చ్ 20 మనం న్యూస్: చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సరం, చైత్రమాసం, వసంత నవరాత్రుల్లో రెండవ రోజున ఆలయ అర్చకరాలు శ్రావణి అమ్మవారికి ఉదయమే పంచామృత అభిషేకం చేసి అమ్మవారిని ఎంతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు .చౌడేపల్లి, పుంగనూరు ,రామసముద్రం ,చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు .అమ్మవారి సన్నిధిలో మహిళలు సౌందర్యలహరి పారాయణం ,కుంకుమార్చనలు చేసుకున్నారు.ఈరోజు ఉభయదారులుగా రామసముద్రానికి చెందిన రమేష్ బాబు, సుమలతలు వ్యవహరించారు .ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## బోయకొండ గంగమ్మకు భక్తిశ్రద్ధలతో రాహుకాల అభిషేకాలు



చౌడేపల్లి మార్చి 20 మనం న్యూస్: ప్రముఖశక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు రాహుకాలఅభిషేకం. శుక్రవారం కొండమీద భక్తిశ్రద్ధలతో రాహు కాల పూజ నిర్వహించారు. నూతన సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సరం రెండవ రోజున శుక్రవారం ఆలయంలో పలు కార్యక్రమాలు జరిగాయి దంపతుల సమక్షంలో అమ్మవారిని వేద పండితులు అభిషేకించారు రాహుకాల అభిషేక అనంతరం గంగమ్మను విశేషంగా అలంకరించారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార అర్చక సిబ్బంది భక్తులకు వసతులను సమకూర్చారు.

## మంత్రి లోకేష్ నిర్ణయం హర్షనీయం చిత్రపటానికి క్షీరాభిషేకం :టిడిపి నాయకులు



తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చ్ 20 మనం న్యూస్ : రాష్ట్ర యువత పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తీసుకున్న నిర్ణయం హర్షణీయమని రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోదూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో స్థానిక నాయకులు తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంత్రి లోకేష్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరులు సమావేశంలో తిరుపతి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు రాష్ట్రంలోని యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జాబ్ నోటిఫికేషన్ను విడుదల చేయడం హర్షిని ఏమన్నారు. అలాగే రాష్ట్రంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ యువతకు అన్ని రంగాలలో నైపుణ్యాలతో శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ బాబును కొనియాడుతూ హాయ్ ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని అందుకోవాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు బుల్లెట్ రమణ, కంకణాల రజనీకాంత్ నాయుడు , బిజీ కృష్ణ యాదవ్, రాష్ట్ర మహిళా నాయకురాలు వెంకట పుష్పావతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడు నారా లోకేష్

### మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



శాంతిపురం మండలం మార్చి 20 మనం న్యూస్: మంత్రి నారా లోకేష్ తన పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీను నిలబెట్టుకున్నారని ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి మాజీ సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి టీటీడీ పాలక మండలి సభ్యులు గౌని వారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉగాది పర్వదినాన అద్భుతమైన కానుకను అందించారన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం 10,060 పోస్టులతో కూడిన భారీ 'జాబ్ క్యాలెండర్'ను విడుదల చేయడం జరిగిందన్నారు.ఈ క్యాలెండర్ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను పక్కా ప్రణాళికతో భర్తీ చేయనున్నారన్నారు. మే 15 న ఉన్నత విద్యాశాఖలో 1,500 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానుండగా, ఆగస్టు 15 న 91 గ్రూప్-1 పోస్టులకు మరియు హోం శాఖలో 2,778 పోస్టులకు నోటిఫికేషన్లు రానున్నాయన్నారు. విశ్వ విద్యాలయాల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి కూడా ప్రత్యేక ప్రకటన చేయడం ద్వారా విద్యా వ్యవస్థను బలోపేతం చేయనున్నారన్నారు.ఈ నియామక ప్రక్రియ సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో మరింత వేగవంతం కానుందన్నారు. సెప్టెంబర్ 15న 750 గ్రూప్-2 పోస్టులు, 503 ఏఈఈ పోస్టులతో పాటు మరో 506 ఇతర విభాగాల పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేయనున్నారన్నారు. అక్టోబర్ 15న పాఠశాల మరియు ఇంటర్ విద్యకు సంబంధించి 3,004 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. మాట ఇచ్చాం, అమలు చేశాం అనే నినాదంతో, కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల కలలను నిజం చేస్తూ భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందన్నారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ద్వారా వేల పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం, ఈ జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఉపాధి విప్లవాన్ని పరిచయం చేస్తోందన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం పట్ల రాష్ట్రంలోని నిరుద్యోగుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు యువ మంత్రి నారా లోకేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నవోదయ విద్యలయంలో పరీక్ష లో ఎంపికైన టి లిశాంత్



వెదురుకుప్పం. మనం న్యూస్ మార్చ్ 20: నవోదయ విద్యాలయ లో ఆరవ తరగతి ప్రవేశం కొరకు నిర్వహించిన పోటీపరీక్ష కు ఎంపీపీ ఎస్ ధర్మాచెరువు వెదురుకుప్పం మండలం లోని టి. లిశాంత్ అనే విద్యార్థి అర్హత సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పుత్తూరు డిఇఓ మహేశ్వరరావుగారు మరియు వెదురుకుప్పం ఎంఈఓ 2 శ్రీ ఎదామోదరం, జడ్పీటీసీ సుకుమార్, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని మరియు ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఇ. భారతి, కె తులసి ప్రసాద్ లను అభినందించారు. ఉపాధ్యాయుల శిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహం, కార్వేటినగరం ఎల్ ఎఫ్ ఎల్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు మరియు ఉచితంగా నవోదయ మెటీరియల్ అందించిన పీహెచ్ డబ్ల్యు గ్రామ యూత్ సహకారం వలనే ఈ విజయానికి కారణమని విద్యార్థి తెలిపాడు.

## నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకుడు గిరిబాబు



సత్యవేడు, మార్చి 20 (మనం న్యూస్):రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పి. గిరిబాబు గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శింగిరి కోనలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని ఆమెకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని గిరిబాబు భువనేశ్వరిని వినతిపూర్వకంగా కోరారు.



## పసుపు కుంకుమ చీరాజాకెట్ పండ్లు పంపిణీ

### ప్రతి ఇంటిపైన జై శ్రీరామ్ కాషాయం జెండా

### శ్రీవారి భక్తులు జగన్నాథం. కవిత

తిరుపతి మార్చి 20 మనం న్యూస్. : ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవారి భక్తులు సమాజసేవకులు జగన్నాదం మహిళలకు పసుపు కుంకుమ చీరా జాకెట్టు పండ్లు పంపిణీ చేశారు. గురువారం స్థానిక సత్యనారాయణపురం కూడలి సమీపంలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో గీతా పారాయణం గురువుని కవిత పలువురు మహిళలతో ఉగాది సందర్భంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి బీసీ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శ్రీవారి భక్తులు, సమాజ సేవకులు జగన్నాథం ఆధ్వర్యంలో పలువురు మహిళలకు పసుపు కుంకుమ చీర జాకెట్ పండ్లు పంపిణీ చేశారు. అలాగే శ్రీకృష్ణ మందిరంలో పిల్లలకు గీతా పారాయణం చేయు గురువు కవిత జై శ్రీరామ్ అంటూ కాషాయం జెండాను ప్రతి ఇంటిపైన ఉండేలా చూడాలని అందరికీ కాషాయం జండాలను పంచారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ ఉగాది తెలుగువారి మొదటి పండుగ తెలుగు సంవత్సరం ఈ పండుగతో మొదలవుతుందని ప్రతి ఒక్కరూ అను రుచులు కలిసిన ఉగాది పచ్చడిని తయారు చేసుకొని పంచడం తినడం మన ఆనవాయితీ ఉగాది పచ్చడిలో తీపు,కారం, పులుపు,చేదు, వగరు, ఉప్పు ఈ ఆరు రుచులను కలిపి తినడం అంటే మన జీవితంలో కూడా కష్టసుఖాలను ఎలాంటి ఒడిలోడుకులైన సర్దుకుని సాఫీగా జీవనం గడపాలని అర్థం అన్నారు. ఈ కార్యక్రమంలో అభయ హస్త గోవింద సేవ మండలి శ్వేతా చంద్రమౌళి, సంకల్ప హాస్పిటల్ డైరెక్టర్ సోమేశ్వర్ బండ్ల , ఆటోనగర్ శివాలయం రమేష్ స్వామి, తేజశ్రీ, భవద్గీత పారాయణ విద్యార్థులు మరియు మహిళలు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లోనూఈ నగరపాలక కౌంటర్లు పనిచేస్తాయి

### గడువులోగా పన్నుల చెల్లించి సహకరించండి.

### కమిషనర్ పి నరసింహ ప్రసాద్



(చిత్తూరు,మార్చ్20,మనం న్యూస్) :- ప్రభుత్వ సెలవులు, పండుగ రోజుల్లోనూ ఆస్తి పన్ను, కొళాయి పన్నులు చెల్లింపులు జరిగేలా నగరపాలక కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పి నరసింహ ప్రసాద్ తెలిపారు. నగర పాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తాయని, అమేరకు ఉద్యోగులను షిఫ్ట్ వారిగా నియమించినట్లు చెప్పారు. ఆస్తి, ఖాళీజాగా పన్నుల బకాయిలను ఒకేసారి చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు చెప్పారు. మార్చి 31వ తేదీ లోగా పన్నుల చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. పన్నులను నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలోనూ, స్వర్ణ వార్డు సచివాలయాల్లోనూ చెల్లించవచ్చని తెలిపారు. ఆన్లైన్ లో నూ పన్నులు చెల్లించవచ్చని.. ఆస్తి పన్ను చెల్లింపులు https://chittoor.emunicipal.ap.gov.in/ptis/citizen/search/search-searchForm.action#no-back-button, నీటి పన్ను చెల్లింపులు https://chittoor.emunicipal.ap.gov.in/ wtms/search/water Search/ ద్వారా చెల్లించవచ్చున్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నగర పాలక సంస్థకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## రోజా నోరు అదుపులో పెట్టుకో

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి: జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను విమర్శించే స్థాయి మాజీ మంత్రి రోజాకు లేదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. సనాతన ధర్మం పై రోజా మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా శ్రీవేంకటేశ్వర స్వామి పట్ల విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. అలాగే శ్రీవారికి తలనీలాలు సమర్పించి మొక్కు తీర్చుకోవడమే కాకుండా, తరిగొండ వెంగమాంబ అన్నదానంకు ఒక రోజుకు అయ్యే ఖర్చు ను చెల్లించి భక్తులకు భోజనం వడ్డించిన గొప్ప మహిళ అని ఆయన కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్ళలో ఏనాడైనా శ్రీవేంకటేశ్వర స్వామి పట్ల విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇచ్చాడా అని ఆయన ప్రశ్నించారు. అలాగే తన సతీమణితో కలిసి తిరుమలకు గాని మరో దేవాలయానికి గానీ వెళ్ళిన సందర్భాలు ఏవైనా ఉంటే రోజా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సెటింగ్స్ వేసుకుని ఫేక్ భక్తిని నటిస్తున్న గొప్ప దంపతులు జగన్మోహన్ రెడ్డి, భారతీ రెడ్డీలని ఆయన విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఉగాది వేడుకలు తమ సతీమణులతో చేశారా అంటున్న రోజా తన భర్తతో కలిసి ఉగాది వేడుకలు ఎక్కడ జరిపిందో చెబితే బాగుంటుందని ఆయన డిమాండ్ చేశారు. ఒకరిని వేలెత్తి చూపించే ముందు మిగిలిన నాలుగు వేళ్ళు నీ వైపు చూపుతాయని సంగతి రోజా గుర్తుపెట్టుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు.

## బాధితురాలికి ఆర్థిక సాయం అందజేత



వెదురుకుప్పం: మనం న్యూస్ మార్చి 20: మండలంలోని కాపుమొండివెంగనపల్లె గ్రామంలో ఆనారోగ్యంతో చితికిపోతున్న మురగయ్య భార్య భానుప్రియకు గురువారం పచ్చికాపల్లంలోని శ్రీ లక్ష్మీ ఎలక్ట్రానిక్స్ అండ్ పర్నీచర్స్ అధినేత ప్రసాద్ ఆర్థిక సాయం అందజేశారు. భానుప్రియ ఆనారోగ్యంతో గత ఏడాదిగా వేలూరు సీఎంసీలో చికిత్స పొందుతోంది. దీంతో ఆమె కుటుంబం ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతోంది. స్థానికంగా ఉన్న సామాజిక కార్యకర్త కే. జాకబ్ బాధితురాలి కుటుంబం ఆర్థిక అవస్థలను ప్రసాద్కు తెలియజేసి ఆర్థికంగా సాయం చేయాలని కోరారు. ఈ క్రమంలో ప్రసాద్ తనవంతుగా రూ.12,500 వేలు నగదును బాధితురాలికి అందజేసి అండగా నిలిచారు. అదేవిదంగా దాతల సాయం కోసం ప్రయత్నిస్తామని ప్రసాద్ అన్నారు. కష్టాల్లో ఉన్న ఇలాంటి వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని కోరారు.

## రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

సోమల మార్చి 20 మనం సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి నందు ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పుంగనూరు రోటరీ సెంట్రల్ క్లబ్ అధ్యక్షులు నాన్న బాల గణేష్ శుక్రవారం తెలిపారు. పెద్ద ఉప్పరపల్లిలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలలో ఉదయం 9 గంటలకు వైద్య శిబిరం ప్రారంభం జరుగుతుంది. సోమల మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. అవసరమైన వారికి శ్రీ వెంకటేశ్వర అరవిందు కంటి వైద్య శిబిరం నందు ఉచిత ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు

# యర్రం రెడ్డిపాలెం ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసిన చెరువు గట్టు ప్రాంతం..

**అమ్మవారి కృపకు పాత్రులైన భక్తులు**

**చెరువు గట్టున విశాలమైన ఆధ్యాత్మిక నిలయం..**

**భక్తులు పునీతులు కావాలి - మునిశేఖర్ రెడ్డి.**



రేణిగుంట మనం మార్చి 20: రేణిగుంట మండలం యర్రంరెడ్డి గ్రామ పంచాయతీ పరిధిలోని యర్రంరెడ్డి పాలెంలో వెలసిన ఓం శక్తి ఆలయ మహా కుంభాభిషేక సంప్రోక్షణ వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. గత మూడు రోజులుగా ఆధ్యాత్మిక శోభతో సాగిన ఈ ఉత్సవాల్లో తూకివాకం గ్రామ సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి విశేష కృషి చేశారు. ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించి, ఆలయంలో శక్తిని ప్రతిష్ఠించేందుకు తనవంతు సహాయ సహకారాలను అందించారు. తూకివాకం గ్రామ సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎర్రమరెడ్డి పాలెం గ్రామ చెరువు గట్టు ప్రాంతంలో అత్యంత విశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం కొలువై ఉందని తెలిపారు. మున్ముందు తిరుపతి, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో ఎక్కడా లేని విధంగా ఈ ఆలయం అద్భుతంగా నిర్మించబడిందని పేర్కొన్నారు. సాధారణంగా ఓం శక్తి ఆలయ దర్శనం కోసం భక్తులు ఎక్కడో దూరంగా ఉన్న తమిళనాడు వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు మన ప్రాంతంలోనే ఈ ఆలయం నిర్మించడం వల్ల ఇక్కడి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ సులభంగా అమ్మవారిని దర్శించుకుని పునీతులు కావచ్చని ఆయన ఆకాంక్షించారు. ఉత్సవాల షెడ్యూల్ ప్రకారం, మార్చి 18వ తేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణతో వేడుకలు ప్రారంభమవగా, 19వ తేదీ గురువారం రోజంతా విశేష హోమాలు, ప్రత్యేక ఆరాధనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముగింపు రోజైన మార్చి 20వ తేదీ శుక్రవారం ఉదయం మహా ఆశీర్వాదం, పూర్ణాహుతి హోమం మరియు స్వస్తి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. సాయంత్రం వేళ నిర్వహించిన శక్తి ఉత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

కార్యక్రమం ముగింపు సందర్భంగా సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1500 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఆలయ అభివృద్ధికి మరియు ఈ వేడుకల విజయవంతానికి నిరంతరం శ్రమించిన మునిశేఖర్ రెడ్డి కి ఎర్రమరెడ్డి పాలెం గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# పూర్వీకుల జీవనాధారం కాపాడండి

**అంగడి భూమిపై వివాదం.....బెదిరింపుల ఆరోపణలు**

**అంటూ బాధితుడి ఆవేదన... రైతు నాయకుల హెచ్చరిక**






రేణిగుంట మనం మార్చి 20: పూర్వీకుల కాలం నుంచి సాగుతున్న అంగడిని బలవంతంగా తొలగించేందుకు బెదిరింపులకు దిగుతున్నారని బాధితుడు కుమారస్వామి ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తాము 1980ల నుంచి ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిధిలో చిన్న టీ షాప్ అంగడి నిర్మించుకుని జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ అంగడి తమ కుటుంబానికి ఏకైక జీవనాధారమని పేర్కొన్నారు. అయితే సమీప భూమిని 2010లో కొనుగోలు చేసిన ఒక ప్రముఖ వైద్యుడి భర్త తమ అంగడిని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మా సర్వే నంబర్...వారి సర్వే నంబర్ వేరే అయినప్పటికీ ఇది నాదే అంటూ పోలీసులు, ఇతర వ్యక్తులను తీసుకొచ్చి ఖాళీ చేయించాలని ఒత్తిడి చేస్తున్నారు. మాకు న్యాయం చేయాలి అంటూ ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. అధికారుల ద్వారా, కోర్టు ద్వారా సర్వే నిర్వహించి నిజానిజాలు బయటపెట్టాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గతంలోనే తమ అంగడికి సంబంధించిన విద్యుత్ బిల్లులు, ఆధారాలు ఉన్నప్పటికీ తప్పుడు రికార్డులతో కోర్టులో కేసులు వేస్తున్నారని ఆరోపించారు. మా అంగడి లేకపోతే మాకు జీవనం లేదు. మమ్మల్ని రోడ్డున పడేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు నాయకులు, వామపక్ష నేతలు మాట్లాడుతూ పేదల జీవనాధారాలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్న కుటుంబాన్ని బలవంతంగా వెళ్లగొట్టే ప్రయత్నాలు అన్యాయమని మండిపడ్డారు. డబ్బున్నవారు పేదల అంగడులను, భూములను ఆక్రమించుకోవడం సమంజసం కాదని తెలిపారు. సర్వే నంబర్లు స్పష్టంగా వేరైనా తప్పుడు

# జాబ్ క్యాలండర్ కాదు.. నిరుద్యోగుల దగా క్యాలండర్

**అసలైన జాబులు దాచేసి జాబ్ క్యాలెండర్ వదులుతారా ?**

**10,060 పోస్టులుతో ఎంత మందికి న్యాయం చేస్తారు**

**జాబ్ క్యాలండర్ విడుదలపై చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విమర్శలు**



తిరుపతి రూరల్ మార్చి 20 మనం న్యూస్: ఇది జాబ్ క్యాలండర్ కాదు.. నిరుద్యోగుల దగా క్యాలండర్" అంటూ రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విమర్శించారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటిగా.. అమలు మరోలా సాగుతోందని మండిపడ్డారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని చంద్రగిరి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్లు అధికారంలోకి రాకముందు లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీలను భర్తీ చేయకుండా కాలం గడుపుతున్నారని ఆరోపించారు. యువగళం పాదయాత్రలో అబద్ధాలు చెప్పి అందలం ఎక్కిన తరువాత అరచేతిలో వైకుంఠాన్ని చూపుతున్నారని విమర్శించారు.

**జాబులు దాచేసి.. జాబ్ క్యాలెండరా..?**

గత జగనన్న ప్రభుత్వంలో 2024 మార్చి నాటికి 11.79 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు వుండగా చంద్రబాబు పాలనలో 2025 డిసెంబరు నాటికి ఆ సంఖ్య 10.07 లక్షలకు పడిపోయిందని తెలిపారు. అంటే 22 నెలల్లోనే 1.72 లక్షల ఉద్యోగాలు తగ్గిపోయాయని, అవన్నీ ఖాళీలుగా వున్నప్పటికీ నియామక ప్రక్రియ ఎందుకు చేపట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. లక్షలాది జాబులు దాచేసి వందల్లో జాబ్ క్యాలెండర్ వదలడం నిరుద్యోగులను మోసం చేయడం కాదా..?అని ప్రశ్నించారు.

**హామీలు గాలిలో..క్యాలండర్ కాగితంలో..**

ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్లు గడచినా ఒక్క జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. విద్యార్థి సంఘాల పోరాటం, వైఎస్ఆర్సీపీ ప్రశ్నించడంతో ఎట్టకేలకు 10,060 పోస్టులతో ఒక బూటకపు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరిగిందని, ఆ జాబ్ క్యాలెండర్ ముమ్మాటికీ నిరుద్యోగులను మోసం చేయడానికే విడుదల చేసినట్టు విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో భారీగా ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని దాచిపెట్టి తక్కువ పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ అనుకూల మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోందని ఆరోపించారు.

**నిరుద్యోగులకు రూ.21,600 కోట్లు ఎగ్గొట్టారు.**

ప్రతి నెలా నిరుద్యోగ భృతి కింద రూ.3వేల రూపాయలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్లు దాటినా అమలు చేయడం లేదన్నారు. దీని ద్వారా నిరుద్యోగులకు చేరాల్సిన రూ.21,600 కోట్లు ప్రభుత్వం ఎగ్గొట్టిందని ఆరోపించారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వక పోగా ఉద్యోగ అవకాశాలు కూడా చూపడం లేదన్నారు. అలాగే వాలంటీర్లకు రూ.10వేలు గౌరవ వేతనం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక వాలంటరీ వ్యవస్థనే రద్దు చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికి దక్కిందన్నారు. వాలంటీర్ల పొట్టకొట్టి ప్రతి ఏటా రూ.1500కోట్లు ఖాజానాలో దాచుకుంటున్నారని, ఇలా నిరుద్యోగ యువతను రాజకీయాలకు వాడుకున్నారే తప్ప వారి బాగుకోసం ఒక్క మంచి పని కూడా చేయడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు.

**టీచర్ పోస్టులపై డబుల్ గేమ్..**

యువగళం పాదయాత్ర చేస్తున్న సమయంలో ప్రస్తుత విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడం లేదని గత ప్రభుత్వంపై నిందలు మోపారని, నిజంగా ఆ ఉద్యోగాలు ఖాళీగా వున్నట్లయితే రెండేళ్లు గడచినా ఆయన ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలన్నారు. ఇప్పుడు విడుదల చేసిన జాబ్ క్యాలండర్లో పాఠశాల, ఇంటర్ విద్యలో కేవలం 3,004 పోస్టులు మాత్రమే ప్రకటించడం ఆయన అబద్ధాలకు నిదర్శనమన్నారు. చివరగా చంద్రబాబు ప్రభుత్వం పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వానికి పతనం ఆరంభమైందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు ఓబుల్రెడ్డి, జిల్లా విద్యార్థి సఘం నేతలు రెడ్డిచెర్ల నరేష్బాబు, సుధీర్కుమార్, చంద్రగిరి నియోజకవర్గ అధ్యక్షులు చెంగల్రెడ్డి, మండలాల విద్యార్థి సంఘం అధ్యక్షులు గూడూరు రఫీ, యశ్వంత్రెడ్డి, వినోద్కుమార్, నక్కా హరినాథ్, శేషారెడ్డిలు వున్నారు.

# మాట నిలబెట్టుకుంటున్న రాష్ట్రమంత్రి యువనేత నారా లోకేష్

**ఉగాది పండుగ రోజు జాబ్ క్యాలెండర్ విడుదలపై హర్షం**

**రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్**




మదనపల్లి, మార్చి 20,మనం న్యూస్ : యువగళం పాదయాత్రలో రాష్ట్ర మంత్రి, టీడీపీ నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం ఉగాది పర్వదినం సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి శుభవార్త అందించిందని రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, హజ్ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్ పేర్కొన్నారు.శుక్రవారం మదనపల్లి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నారా లోకేష్ మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్లేకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని, ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు.యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని అమలు చేసి, మాట ఇస్తే తప్పని నాయకుడిగా నారా లోకేష్ నిలిచారని కొనియాడారు. వివిధ శాఖలకు సంబంధించి 25 విభాగాల్లో 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం సర్వత్రా హర్షనీయం అన్నారు.ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్ గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలలి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ కోరిన నిరుద్యోగులపై దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయని విమర్శించారు.

నిరుద్యోగ యువతకు వరుసగా రెండోసారి ఉద్యోగాల భర్తీ చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్, రామసముద్రం సింగిల్ విండో చైర్మన్ సీతప్ప, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ముద్దుకృష్ణ నాయుడు, రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ అయూబ్ భాష, నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు మంగళ ప్రభాకర్, తెలుగు యువత నాయకులు నిరంజన్ నాని, రాటకొండ గగన్, రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఎస్.ఏ. మస్తాన్, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, మదనపల్లె పట్టణ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రామాంజులు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మెకానికులకు భవనం మంజూరు చేస్తాం.

**రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**

**స్థిర కాల కోరిక నెరవేరునుంది - అధ్యక్షులు ఆవులను రెడ్డి**



తిరుపతి మార్చి 20 మనం న్యూస్ : తిరుపతి టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ కు భవనాన్ని మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర అటవీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నైనారు శ్రీనివాసులు, కార్పొరేటర్ నరసింహాచారి ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షుడు అవుల మునిరెడ్డి, సభ్యులు మంత్రిని కలిసి కమిటీ భవనం మంజూరుకై వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కు పరిశీలనకు పంపి కమిటీ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు ఆవుల మున్రెడ్డి మాట్లాడుతూ స్థిర కాలంగా ఉన్న కోరిక నెరవేరబడుతున్నదని మంత్రి ఇచ్చిన హామీతో కమిటీ భవనం మంజూరు కై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని భవనం మంజూరు పై తప్పకుండా చేస్తామని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల ముని రెడ్డి, కార్యదర్శి గురునాథ ఆచారి, వైస్ ప్రెసిడెంట్ వి ప్రభు,గౌరవాధ్యక్షుడుటి . జలంధర్, జనరల్ సెక్రెటరీ పి లక్ష్మణరావు, ట్రెజరర్ గౌస్ బాషా, జాయింట్ సెక్రెటరీ పి . తేజ రెడ్డి, కమిటీ ఇంచార్జ్ ఎం . కేశవ ఆచారి, ఎలక్ట్రికల్ ఇంచార్జ్ విక్కీ, కె.మణికంఠ, కుపేంద్రకమిటీ మెంబెర్స్ బి . నాగరాజు, జి . మురగ, తరుణ్, కె . మురగ,బి పాపయ్య, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు

## సంస్కృతి,సాంప్రదాయాలకు పర్వదినాలు ప్రతీకలు

**ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి**



మదనపల్లె, మార్చి 20,మనం న్యూస్ : పర్వదినాలు భారతీయ సంస్కృతి సాంప్రదా యాలకు ప్రతీకలనిఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు.ముందుగా ఆయన అన్నమయ్య జిల్లా మరియు మదనపల్లి నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనమన్నారు.అన్ని మతాలవారు వారివారి సాంప్రదాయాలను కొనసాగించడం ఆనవాయితీ అన్నారు. అన్ని మతాలవారు కలిసిమెలసి పర్వదినాలను జరుపుకోవడం ద్వారా మతసామరస్యాన్ని చాటిచెబుతున్నారన్నారని,ప్రపంచ దేశాలకు సంస్కృతి సాంప్రదాయాలను పరిచయం చేసిన ఘనత భారతీయులదేనని కొనియాడారు.ముఖ్యంగా ఉగాది,రంజాన్ వంటి పర్వదినాలు వరుసగా రావడంతో హిందూ,ముస్లిం కుటుంబాలలో ఆనందం వెల్లి విరుస్తోందన్నారు. ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.అల్లా కృపకటాక్షాలతో,ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలని,ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## శ్రీ దుర్గేశ్వర స్వామికి ఇత్తడి పానుమట్టం, నాగాభరణం సమర్పణ



శ్రీకాళహస్తి, మార్చి 20,మనం న్యూస్:శ్రీకాళహస్తి వాస్తవ్యులు కె. భాస్కర్ రెడ్డి దంపతులు శ్రీకాళహస్తి దేవస్థానానికి అనుబంధంగా కనకాచల కొండ కింద వెలసిన శ్రీ దుర్గేశ్వర స్వామి వారికి 8 కేజీల ఇత్తడి పానుమట్టం మరియు నాగాభరణాన్ని విరాళంగా సమర్పించారు. ఈ విరాళాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి బీకే వెంకటేశులు గారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బీకే వెంకటేశులు, డీఈఓ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి, ఉపాలయాల పర్యవేక్షకులు రవి, గుమస్తా లక్ష్మయ్య, అర్చకులు చెంగల్ రాయులు పాల్గొన్నారు.

## రోజా రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యానిస్తుంది

**నగిరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్**



తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చి 20 మనం న్యూస్ : మాజీ మంత్రి రోజా రెచ్చగొట్టే వ్యాఖ్యలు వ్యాక్యానిస్తుందని నగరి శాసనసభ్యులు గాలి భానుప్రకాష్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రిస్టియానిటీకే జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తున్నారని, ఉగాదికి సెట్టింగులు వేసుకుని పూజలు చేశారన్నారు. ఆయన క్రిస్టియన్ అయ్యి ఉండి ప్రజలను మోసం చేయడానికి హిందువుగా నటిస్తున్నాడన్నారు. రోజాఫోటో: మాట్లాడుతున్న నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్. నోటికొచ్చినట్టు మాట్లాడుతుంటే జిల్లా అధ్యక్షుడిగా భుమన కరుణాకర్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తిరుపతి మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భారీ అవినీతి దాగి ఉందన్నారు. త్వరలోనే అన్ని విషయాలు బయటకు వస్తాయని చెప్పారు. నగరిలో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఒక మండపాన్ని తొలగించాలని నిర్ణయించారని, అయితే ఈ జాతీయ రహదారి నిర్మాణం కోసం 2023లో సర్వే జరిగితే ఆనాడు మంత్రిగా ఉన్న రోజా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఈరోజు ఏదో జరిగిపోతోంది అంటూ మండపం విషయాన్ని పెట్టి రాజకీయం చేస్తున్నారన్నారు. రోజా తిరుమల శ్రీవారి దర్శనాలతో వ్యాపారం చేస్తోందని, తాము కూడా ఎన్నిసార్లు తిరుమలకు దర్శనం కోసం వెళ్లలేదని అన్నారు. ఇలా నోటికి వచ్చినట్టు మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని అన్నారు.

## పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేష్



తిరుపతి వాచ్ 20 మనం న్యూస్ : విధ్యా శాఖమంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ... యువతకు ఉగాది కానుకగా 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది. కనుక పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి ఆధ్వర్యంలో పార్లమెంట్ఙ కార్యాలయం నందు జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఏపీజీ ఒబిసి చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, షాపు చైర్మన్ రవి నాయుడు , తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి , తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి రేవతి , శ్రీధర్ వర్మ, కంకణాల రజినీకాంత్ నాయుడు , తదితర తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తీశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రభ ఎండీ ముత్తా గౌతమ్



శ్రీకాళహస్తి, మార్చి 20, మనం న్యూస్: ఆంధ్రప్రభ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ ముత్తా గౌతమ్ శుక్రవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం శ్రీకాళహస్తికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి బీకే వెంకటేశులు వారు ఆయనను సాదరంగా ఆహ్వానించి, స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, అంతరాలయ దర్శనం మరియు వేద ఆశీర్వచనాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకున్న ముత్తా గౌతమ్ కుటుంబ సభ్యులు ఆలయ సంప్రదాయాల ప్రకారం పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బీకే వెంకటేశులు, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్ఓ రవి, ఆంధ్రప్రభ జనరల్ మేనేజర్ రంగారావు, రాయలసీమ జిల్లాల జీఎం అద్దురి రవి, జోనల్ మేనేజర్ నవీన్, ఏబీఎం శివమూర్తి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొమ్మినేని హరిబాబు, టెంపుల్ రిపోర్టర్ రావిళ్ళ రాజేష్ నాయుడు, తొట్టంబేడు రిపోర్టర్ చంద్రశేఖర్, శ్రీకాళహస్తి క్రైమ్ రిపోర్టర్ బత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచి పదవీకాలం ముగిసిన ఎప్పటికీ ప్రజలకు అండగా ఉంటాం.

## స్థానిక తుంబకుప్పం సర్పంచ్ లీలావతమ్మ. వైయస్సార్సీపీ యువత నాయకులు మంజునాద్.



బంగారుపాళ్యం మార్చి 20. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం, తుంబకుప్పం గ్రామ సర్పంచి లీలావతమ్మ గురువారం ఉగాది పర్వదినాన స్థానిక పంచాయతీలోని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ,ముగిసింది పదవీ కాలం మాత్రమే కానీ నాలో సేవాభావం, సేవా గుణం కాదు, ఊపిరి ఉన్నంత వరకు గ్రామ ప్రజలకు అండగా ఉ ంటానని, మీకు ఏ చిన్న సమస్య వచ్చినా నా ఇంటి తలుపు ఎప్పుడు తెరిచే ఉంటుందని ఆమె పత్రిక ముఖంగా తెలిపారు. నాకు అండగా నిలిచిన సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలుపుతున్నట్లు తెలియజేశారు. వైయస్ఆర్సీపీ గ్రామ యువ నాయకులు మంజునాథ్ మాట్లాడుతూ,ముఖ్యంగా నా యువతకు, నా టీమ్ కి ఎప్పటికీ రుణపడి ఉంటానని నాకు తెలిసి తెలియక ఎవరినైనా నొప్పించి ఉంటే మన్నించాలని తెలిపారు. గ్రామ ఉ వార్డ్ అభివృద్ధికి , వ్యక్తిగతంగా నాకు అండగా ఎం.కె.విద్యా సాగర్ రెడ్డి కుటుంబానికి, ముఖ్యంగా కాలనీ ప్రజలకి ఉ గ్రామ ప్రజలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 2029 వ సంవత్సరంలో జరగబోయే స్థానిక ఎన్నికలలో,వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయ్యేదాకా ప్రజల కోసం పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తానని ముక్త కంఠంతో స్పష్టం చేస్తున్నట్లు తెలిపారు.

# శ్రీ గురప్ప స్వామి దేవాలయ భూమి పూజలో ఎమ్మెల్యే.



చంద్రగిరి, మార్చి 20 మనం న్యూస్ : చంద్రగిరి నూగులగుంట లో శ్రీ గుర్రప్ప స్వామి దేవాలయం భూమి పూజలో స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నానిని ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే నాని చేతుల మీదుగా పనులను ప్రారంభించారు. ఈ క్రమంలో ఉగ్రాణం, కాపు వీధి, కామాటం, ఆరంభాకం, పట్రం కుటుంబ సభ్యులు ప్రజలు మాట్లాడుతూ ఇప్పుడు రెడ్డివిధిలోని ఇండ్ల మధ్యన శ్రీ గురప్ప స్వామి ఆలయం ఉండడంతో పూజలు నిర్వహించుకోడానికి ఇబ్బందిగా ఉందని గతంలో ఎమ్మెల్యేకి విన్నవించుకున్నారు. గత రెండు వారాల క్రితం గురప్ప స్వామి వారి ఆలయంకు స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యేని కోరిన గ్రామస్తులు. వారి విజ్ఞప్తిని స్వీకరించిన ఎమ్మెల్యే తక్షణమే ఆలయానికి స్థలం మంజూరు చేశారు. అడిగిన వెంటనే స్థలం మంజూరు చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని గారికి ఘనంగా సన్మానించి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మహిళలు , కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ మిట్ట గంగమ్మ ఆలయంలో వైభవంగా లలితా సహస్రనామ హోమం.



చంద్రగిరి, మార్చి 20 మనం న్యూస్: చంద్రగిరి పట్టణంలోని కొలువైన శ్రీశ్రీశ్రీ మిట్ట గంగమ్మ దేవి ఆలయంలో శుక్రవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆలయ ధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ లలితా సహస్రనామ పారాయణం మరియు లలిత మూలమంత్ర హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి శాస్త్రోక్తంగా విశేష అభిషేక పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు లలిత మూలమంత్ర సహస్రనామ హోమం కన్నులపండువగా జరిగింది. పూసల గౌరమ్మ గారి లలితా సహస్రనామ పారాయణ బృందం ఆధ్వర్యంలో మొత్తం 1008 సార్లు లలితా పారాయణం చేయాలనే మహా సంకల్పంతో ఈ క్రతువును చేపట్టారు. ఈ నెల 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతున్న ఈ పారాయణంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బు స్వామి మాట్లాడుతూ.. "లలితా సహస్రనామంలో అమ్మవారికి 'నామ పారాయణ ప్రీతి' అనే నామం ఉందని, ఆ తల్లి నామాన్ని నిరంతరం పారాయణం చేయడం వల్ల సకల శుభాలు, అభివృద్ధి కలుగుతాయని" తెలియజేశారు. హోమ అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అలంకరణ నిర్వాహ అర్చకులు సుబ్బు స్వామి, ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# కె వడ్డేపల్లి లో లేగ దూడల ప్రదర్శన

పాకాల, మార్చి 20,మనం న్యూస్ :లేగ దూడల ప్రదర్శన పి ఎల్ డి ఏ ఆధ్వర్యంలో కే వడ్డేపల్లి పశువుల ఆసుపత్రి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 35 లేగదూడలు హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో మొదటి ఒకటి రెండు మూడు నాలుగు ఐదు రైతులకు బాగా పోషణ చేసి ఉన్నటువంటి లేగదూ డలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.మిగిలిన ప్రదర్శనకు దూడలు తీసుకుని వచ్చినటువంటి రైతులకు కూడా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాకాల మండలం పశుశంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వి శ్రీధర్ మరియు డాక్టర్ హరీష్ మరియు సింగల్ విండో ఛైర్పర్సన్ క్రిష్ణమనేని సావిత్రి ప్రభాకర్ నాయుడు, గ్రామ సర్పంచ్ వరలక్ష్మి ,పశు వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో హాజరైన ప్రతి రైతుకు ఒక మినరల్ మిక్చర్ మరియు టిఫిన్ బాక్స్ ఒక లీటరు ఫీడ్ సప్లిమెంట్స్ ఇవ్వడం జరిగింది ఒకటి రెండు మూడు బహుమతులు పొందినటువంటి రైతులకు స్టీల్ పాల క్యాన్లు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం ఉద్దేశించి పాడి రైతులు వారి హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# బలిజ భవన నిర్మాణానికి విరాళాల సేకరణ: ముందంజలో బసవయ్యపాలెం బలిజ కులస్తులు



బసవయ్యపాలెం, మార్చి20,మనం న్యూస్:బసవయ్యపాలెం గ్రామంలోని బలిజ కులస్తులు సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తూ బలిజ భవన నిర్మాణానికి విరాళాల సేకరణలో ముందంజలో నిలిచారు. సమాజ అభివృద్ధి, సామూహిక కార్యక్రమాలు మరియు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా భవనం నిర్మించాలని సంకల్పించి, గ్రామంలోని యువత, పెద్దలు కలిసి చురుకుగా విరాళాలు సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారు. భవనం నిర్మాణం పూర్తయిన తరువాత వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రంగా ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి సమిష్టి కృషి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, మాజీ ధర్మకర్తలి మండల సభ్యులు అంజూరు శ్రీనివాసులు, ముత్యాల పార్థసారథి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కదూరు కమల కుమార్, వేము కోదండ రామయ్య, వల్లం గోపి,వేము మునీంద్ర,కదూరు హరిగోపాల్, కదూరు నాగరాజు, కదూరు ఉదయ్ కుమార్,చొక్కాని నాదముని,చొక్కాని పోలయ్య, చొక్కాని రామూర్తి, కదూరు శామంత్ కుమార్,సూర బిందు కుమార్,సూర దేవేంద్ర కుమార్,నాగలాపురం గోవర్ధన్,చక్రాల మురళి,రవి రాయల్, చందు రాయల్, కదూరు రూపేష్ కుమార్, వేము గోవర్ధన్, వేము పట్టాభి,పేట జనార్దన్, నరేంద్ర, దుమ్ము రాయల్, మాధవ జీజదీ, తేజ, మున్నా, రవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జ్యోతి ఉత్సవం



సోమల మార్చి 20 మనం న్యూస్ : కందూరు సమీపంలోని బాలి నాయిని పల్లెలో శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మూడు రోజులు పాటు నిర్వహించనున్న పూజలలో భాగంగా మొదటి రోజు వినాయకుడు సుబ్రహ్మణ్య స్వామి సమేత శ్రీ చౌడేశ్వరి అమ్మవారి మూల విరాటులకు అర్చకులు పంచామృతాభిషేకం పూజలను నిర్వహించారు. మహా మంగళహారతి సమర్పించారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. రాత్రి సింహ వాహనంపై అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. అలాగే ఆలయం మరియు పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలు రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించారు. ఊరేగింపులో ఏర్పాటు చేసిన జ్యోతుల ప్రదర్శన కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు సమీప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తొగటి వీర క్షత్రియ సంఘం నిర్వహించారు.

# సర్వభూపాల వాహనంపై జగదభిరాముని అభయం



తిరుపతి, మార్చి 20,మనం న్యూస్:తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శుక్రవారం రాత్రి 7 గంటలకు సర్వభూపాల వాహనంపై స్వామివారు భక్తులకు అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సర్వభూపాలురు అంటే అందరు రాజులు అని అర్థం. "రాజా ప్రజారంజనాత్" అన్నట్లు ప్రజలను రంజింపజేసేవారే రాజులు. ఈ రాజులందరికీ రాజాధిరాజు భగవంతుడు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న,టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు సురేష్, హరికృష్ణ,అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శించిన హైకోర్టు న్యాయమూర్తులు



శ్రీకాళహస్తి, మార్చి 20 (మనం న్యూస్): ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైనశ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుమార్పన్, కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. నగరేష్ కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి సాదర స్వాగతం పలికి, అంతరాలయ ప్రత్యేక దర్శనం కల్పించడంతో పాటు వేద ఆశీర్వచనాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం న్యాయమూర్తులు స్వామి అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపీఆర్ఓలు రవి, శ్రీనివాసులు

# గుండిశెట్టిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

శాంతిపురం మండలం మార్చి 20 మనం న్యూస్: శాంతిపురం మండల పరిధిలోని గుండిశెట్టిపల్లి వద్ద కుప్పం పలమనేరు జాతీయ రహదారిపై సుమారు రాత్రి 8:30 గంటలకుహొజరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు గుండు శెట్టిపల్లి గ్రామానికి చెందిన రవి 35 సంవత్సరాలు ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో రవి సంఘటనా స్థలంలోని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాళ్ళబూదుగురు పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ ఐ నరేష్ మరియు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ తిరుపతిల్లో జరుగు మహాసభలను జయప్రదం చేయండి ఏపీడబ్ల్యూజేఎఫ్ సత్యవేడు నియోజకవర్గం అధ్యక్షుడు వేణు



బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 20,మనం న్యూస్: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఏడు మండలాల పత్రికా విలేకరులు బుచ్చినాయుడు కండ్రిగ తెలుగుగంగ కార్యాలయం ఆవరణలో సమావేశమయ్యారు ఈ సమావేశంలో సత్యవేడు నియోజకవర్గం ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మాట్లాడుతూ మార్చి 4వ తేదీ విజయవాడలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రవ్యాప్తంగా విలేకరులు పాల్గొని సభను జయప్రదం చేయడమైనది అదేవిధంగా జర్నలిస్టుల సమస్యలపై దానికి సంబంధించిన మంత్రులతో అధికారులతో చర్చలు జరపడం జరిగినది ఆ చర్చల్లో మంత్రులు అధికారులు స్పందించి జర్నలిస్టులు సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగినది దానికి సంబంధించి తిరుపతిలో 22వ తారీఖున రాస భవనాలు జరిగే ఏపీడబ్ల్యూజేఎఫ్ మహా సభలను నియోజకవర్గం విలేకరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సత్యవేడు నియోజకవర్గం అధ్యక్షుడు బొర్రావేణు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# విజయవంతమైన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి, మార్చి20,మనం న్యూస్ :ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టినటువంటి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర నేటితో విజయవంతంగా ముగిసిందని శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి తెలిపారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తారీఖు నాడు అనంతపురం జిల్లాలో ప్రారంభమైన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర నేటి విశాఖపట్నం జిల్లా నందు ముగిసిందని రాష్ట్రంలో సుమారుగా 29 జిల్లాల్లో 48 సభలు విజయవంతం అయ్యాయని ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ఉపాధి హామీ కూలీలు కొత్త చట్టం వద్దు పాత చట్టం ముద్దు అని కోరుకుంటున్నారని వైఎస్ షర్మిల రెడ్డి ఉక్కు సంకల్పంతో చేపట్టిన యాత్ర వల్ల కొత్త చట్టం మరో రెండు నెలలు వాయిదా పడిందని, ప్రజా సమస్యలపై నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే పోరాడుతుందని రాబోవు రోజులు కాంగ్రెస్ పార్టీవేనని తెలిపారు.

ఈ ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో మాజీ కేంద్ర మంత్రులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.

# నేడు నాగలాపురంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పర్యటన



నాగలాపురం, మార్చి 20 (మనం న్యూస్):సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నేడు నాగలాపురం పంచాయతీ పరిధిలోని వినోభానగర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. ఉదయం 10.30 గంటలకు వినోభానగర్‌లో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు ప్రారంభోత్సవాన్ని ఎమ్మెల్యే నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 11.00 గంటలకు స్థానికంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్‌ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి



వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 20

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ గౌరవ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే నిబద్ధత ఉన్న నాయకుడు సంకల్పం ఉన్న సేవకుడు ప్రజల మనిషి నిత్యం ప్రజల్లో ఉండే ఆరాధ్యదైవం ప్రజా సమస్యల కోసమే పరిష్కరించే మహోన్నత వ్యక్తి డాక్టర్ వి. ఎం.థామస్, సరితా రెడ్డి మేడం గారికి థామస్ కి ముద్దుల తనయుడు చెన్నై సంతాన సౌఫల్య కేంద్రం యువ డాక్టర్లకు ఉగాది శుభాకాంక్షలు మరియు పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు భగవంతుని యొక్క ఆశీస్సులతో అశిష్టశ్వర్యాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యొక్క దీవెనలతో మా ఎమ్మెల్యే థామస్ కి భగవంతుడు మంత్రి పదవి ఇవ్వాలని ప్రజల ఆశీస్సులు భగవంతుని ఆశీస్సులతో ఈ సంవత్సరం కచ్చితంగా మంచి జరగాలని మంత్రి పదవి రావాలని మనస్ఫూర్తిగా రెండు చేతులు జోడించి భగవంతుని ప్రార్థిస్తున్నాను, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు థామస్ యొక్క ప్రియమైన శిష్యుడు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి మరియు చవట గుంట పిఎసిఎస్ ప్రెసిడెంట్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# బలిజ నాయకుడు కొట్టే సురేష్‌కు ఘన నివాళి



శ్రీకాళహస్తి, మార్చి 20 (మనం న్యూస్):శ్రీకాళహస్తి బహుదూర్ పేట, కంరావీధికి చెందిన ప్రముఖ బలిజ నాయకుడు కీ.శే. కొట్టే సురేష్ ఆకస్మిక మరణం పట్ల ప్రాంతంలో విషాదం నెలకొంది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామిని ప్రార్థించారు. తదుపరి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో కంట ఉదయ్ కుమార్, పసుపులేటి జనార్దన్, పూల కృష్ణమూర్తి, చక్రాల మురళి, మాదల బాలాజీ తదితరులు ఉన్నారు